بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ     نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ     وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 12.09.2014 (Telugu)**

# అల్లాహ్ సహాయ సహకార, మార్గదర్శన విశ్వాస పూరిత సంఘటనలు

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

ఏ విధముగా ప్రజలు అహ్మదియ్య సంఘములో ప్రవేశించుచున్నారు, ప్రచారము ద్వారానే కాక ప్రత్యక్ష్యముగా అల్లాహ్ నుండి కూడ మార్గదర్శనము లభించుచున్నది, దీని వలన కూడ అహ్మదియ్య సంఘము వైపు శ్రద్ధ కలుగుచున్నది, విశ్వాసములో ప్రజలు దృఢపడుచున్నారు. అహ్మదియ్య సంఘ సత్యము కూడ వారి హృదయాలలో గట్టి పడుచున్నదని కొద్ది రోజుల క్రితం అమెరికా నుండి నాకొక ఉత్తరము వచ్చినది.

ఇదంతా విని వారిట్లనిరి. నా ద్వారా కూడ ప్రపంచపు ఈ ప్రాంతము నుండి ఎవరైనా ఒకరు అహ్మదియ్య సంఘములో చేరినచో బాగుండునని నా మనసులో కూడ కోరిక కలిగెను. నేను కూడ ఇటువంటి సంకేతలమును చూచుదును గదా! అనంతరం వారిట్లనిరి. కొద్ది సమయము తర్వాతనే నా ఫోన్ గంట మోగినది. అటు వైపు నుండి ఒక స్త్రీ మాట్లాడుచుండెను. ఆమె ఇట్లనిరి. 'నేను ఒక చోట అనగా వెబ్ సైట్‌లో మీ ఫోన్ నెంబర్ చూచి మీకు ఫోన్ చేయుచున్నాను. నాకు ఇస్లాం గూర్చి ఆసక్తి గలదు. కావున నేను మీతో భేటి కావాలని కోరుకుంటున్నాను'. సరే రాగలరని ఆమెతో వారనిరి. ఏదో విధముగా చాలా దూర ప్రయాణము చేసి ఆమె వారి వద్దకు చేరుకొనిరి. ఏ విధముగా ఇస్లాం గూర్చి ఆసక్తి ఏర్పడినదని ఆమె వివరించెను. అనంతరం ఇంటర్నెట్ ద్వారా మరింత సమాచారము ఆమె సేకరించెను. కఠిన క్రైస్తవులైన వారి భర్త, అత్తింటివారు ఆమెకు వ్యతిరేకమైరి. వారి అసంతృప్తికి కారకులైరి. ఇద్దరు పిల్లలను న్యాయస్థాన తీర్పు వలన భర్తకు అప్పగించ వలసి వచ్చెను. కాని ఏది ఏమైనా సత్యాన్వేషణకు ప్రాధాన్యత ఇచ్చుచు వారు దానిని కొనసాగించిరి. అందుకు వీటన్నిటిని వదిలిపెట్టిరి. ఆమె ఇట్లు తెలిపెను. అహ్మదియ్య సంఘ వెబ్‌సైట్ వీక్షించుచు గంభీరముగా చదివిరి. ఎం.టి.ఏ కూడ క్రమం తప్పకుండా చూచిరి. ఇతర ముస్లిం పక్షముల గురించి కూడ సమాచారము సేకరించినాని ఆమె తెలిపెను. కాని నాకు ఎక్కడ కూడ సంతృప్తి కలుగలేదు. ఇస్లాం గురించి నేను ఎప్పుడు దృష్టి సారించినను అహ్మదియ్య సంఘ సాహిత్యము వైపే శ్రద్ధ కలిగేది. కొద్ది రోజుల క్రితం మా వార్షిక సభ జరిగినదని వారు (అహ్మదీ) తెలిపిరి. అందుకు ఆమె ఇట్లనిరి. అవును నేను ఆ సభను కూడ విన్నాను. కావున నేను నిజమైన ఇస్లాంలో ప్రవేశించాలని కోరుకుంటున్నాను. ఆమెతో మాట్లాడుచున్న నా కూతురు అప్పుడు అక్కడే వుండెను. విశ్వవిద్యాలయములో చదువుతుంది కాబోలు. ఇట్లనెను. సభలో క్రొత్తగా వచ్చే, క్రొత్తగా అహ్మదియ్య సంఘములో ప్రవేశించే వారి సంఘటనలు ప్రస్తావించబడు చున్నప్పుడు వీటిలో కొన్ని కథలు, కొంత కల్పితము వుండునని నేను భావించేదానిని. కాని ఇది కల్పితము కాదు. అల్లాహ్ ప్రపంచ వాసుల హృదయాలను ఇటు వైపు మరల్చుచున్నాడు. ఏ విధముగా అల్లాహ్ మార్గదర్శనము అందించుచున్నాడని ఈ స్త్రీ ఈ మాటలు విని నా విశ్వాసము కూడ తాజాదనము పొందినది.

కొన్ని సంఘటనలు ఎన్నుకోబడును. అవి కూడ అక్కడ పూర్తిగా ప్రస్తావించబడవు. అందుకే సంవత్సరము

మధ్యలో కూడ అవకాశము లభించినచో ప్రస్తావింతునని నేను గత సంవత్సరం చెప్పియుంటిని. కాని ప్రస్తావించబడలేదు. తర్వాత ఈ సంవత్సరం సంఘటనలు చాలా చేరినవి.

మన విశ్వాసములో దృఢత్వము కలుగవలెనని, అహ్మదియ్య సంఘము స్వీకరించిన తర్వాత మనలో కలిగిన మార్పుల గురించి మనము కూడ మన ఆత్మ పరిశీలన చేసుకోవలెనని నేనీ సంఘటనలను ప్రస్తావించుచుందును.

ఈ నేపథ్యములో క్రొత్తగా ప్రవేశించిన వారి పలు సంఘటనలను నేడు నేను ప్రస్తావింతును. తద్వారా అల్లాహ్ ఏ విధముగా వారికి మార్గదర్శనము అందించినాడో తెలియును. వీటిని ఆసక్తికర సంఘటనలని మాత్రమే వినకూడదు. విశ్వాసమును దృఢపరచుటకు కారణమగు వాస్తవమిది. కారణము కావలెను కూడ. తమ బాధ్యత, దానిని నిర్వహించు శ్రద్ధ కల్గించుటకు కారణము కావలెను. సంఘముతో దైవ సహాకారము వలన కృతజ్ఞత భావాలు వ్యక్తమయ్యేందుకు కారణము కావలెను. తమ స్థితులను పరిశీంచుకొనుటకు కారణము కావలెను. ప్రపంచమునకు సత్య సందేశము అందించుట, వారికి మార్గదర్శనము చేయుట నేడు మన కార్యము. ఇది మన కర్తవ్యము. ఈ కార్యమును నిర్వర్తించుటకు మనము ప్రయత్నము చేయుచు మన ఆచరణ స్థితులను అల్లాహ్ సూచించిన పద్ధతిలో మార్చుకొను అవసరము కూడ గలదు. తద్వారా మన ఆచరణపూర్వక ఆదర్శము క్రొత్తగా ప్రేశించేవారి విశ్వాసములను మరింత దృఢపరచుచుండును.

అల్లాహ్ సహాయ సహాకార, ఏ విధముగా అల్లాహ్ మార్గదర్శనము చేయును వంటి పలు ఉదాహరణలను నేను ప్రవేశపెట్టెదను.

ఫ్యాన్స్ నుండి మునియ్య అను స్త్రీ ఇట్లు వ్రాసిరి. నాకు చదివే ఆసక్తి చాలా గలదు. నేను పవిత్ర ఖుర్ఆన్ ఇస్లాం ఇతర అనేక పుస్తకములు కూడ చదివితిని. కాని ఎన్నో విషయాలు నాకు అర్థమయ్యేవి కావు. ఉదా॥ అన్నిసా అధ్యాయపు సూక్తి ---- ఇటులనే ఏసుక్రీస్తు మృతి గురించి మరో సూక్తి సదా నా దృష్టిని ఆకిర్షంచేది. మసీహ్ అలైహిస్సలాం మరణించినారా లేదా సజీవముగా ఆకాశమునకు వెళ్ళిపోయినారా ? రియాజుస్సాలిహీన్‌లో దజ్జాల్ లక్షణములను చదివితిని. ఉత్తమ పక్షములో అల్లాహ్ ఇటువంటి వ్యక్తిని ఎందుకు పంపుననే ఆలోచన కలిగేది. ఈసా అలైహిస్సలాం ఆకాశమున కూర్చొని ఏమి చేయుచున్నారనే ఆలోచన కలిగేది. ఇట్టి ఆలోచనలతో నేను కలత చెందేదానిని. మార్గదర్శనము కొరకు దుఆ చేసేదానిని. అకస్మాత్తుగా ఒక రోజు ఇతర ధార్మిక చానలన్నిటి కంటే భిన్నమైన ఎం.టి.ఏ చానల్ దొరికినది. అందులో మసీహ్ మరణము గూర్చి ఒక పాద్రితో చర్చ జరుగుచుండెను. ఇతర చానల్లను పోల్చినచో ఆథిత్యమిచ్చు, పాల్గొనిన వారి ప్రవర్తన హుందాగా యుండెను. దీని ద్వారా మసీహ్ మౌవూద్ గా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ అవతరించినారని తెలిసినది. అనంతరం క్రమం తప్పకుండా ఎం.టి.ఏ చానల్‌ను చూడసాగితిని. సమస్యలన్ని క్రమేణ అర్థమైనవి. నేను అహ్మదీ అయ్యేంత వరకు నాకు మరణము రాకూడదని అల్లాహ్‌తో దుఆ చేసితిని. ఇప్పుడిప్పుడే నేను బైఅత్ చేసి అహ్మదియ్య సంఘములో ప్రవేశించితిని. ఇది నాపై అల్లాహ్ పెద్ద ఉపకారము.

యమన్ నుండి రమజాన్ గారు తను బైఅత్ చేసిన సంఘటనను ఇట్లు వ్రాసిరి. నాకు చైనా వెళ్ళి చైనా సమాజములో వుండే అవకాశము లభించినది. వారిని చాలా గుణవంతులుగా పొందితిని. కొందరు అరబ్బులు వారి సద్గుణముతో అక్రమ లబ్ది చెందుచూ వారిని దూషించినట్లు కూడ చూచినాను. వీరు ఉత్తమ ప్రవర్తన, గొప్ప ఆచరణ కలిగివున్నను నరకములో ఎట్లు పోవుదురు ? మనము నామమాత్రపు ముస్లిములమై స్వర్గమునకు ఎట్లు వారసులగుదుము ? అని నాకు ఆలోచన కలిగెను. ఆ రత్వాత నేను పరిశోధించినాను. పుస్తకములు

చదవడం మొదలు పెట్టినాను. ఈ పరిశోధన కొనసాగించితిని. వివిధ ఇస్లాం పుస్తకములు, చానల్లను చూచినాను. ఈ విధముగా ఒక రోజు అనుకోకుండా ఎం.టి.ఏ చానల్‌ను చూచే అవకాశము లభించినది. ఇందులో ప్రస్తావించబడిన నిదర్శనములు ఎంతో గట్టిగా వుండెను. వాటి శక్తి, కాంతితో నా శరీరము వణికెను. శరీరమునకు విద్యుత్తు తగిలినట్లు అనిపించెను. ఆ తర్వాత ప్రతి రోజు ఎం.టి.ఏ చూడడం మొదలు పెట్టినాను. దానిని చూచుచు నిస్సహాయతతో వలపించేవాడిని. ఎందుకు విలపించుచున్నానో నాకు తెలిసేది కాదు. అల్లాహ్ స్వయాన నాకీ చానల్ వైపు దృష్టి కలిగించినాడనే ఆలోచన మాత్రం కలిగేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమును తెలుసుకొనుటకు తరచు దుఆ చేయడం ప్రారంభించితిని. ప్రతి సారి నాకు సమాధానము శరీరము కంపించుచు తృప్తి రూపములో లభించేది. దీనితో మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యవంతులనే సంతృప్తి కలిగేది. అనంతరం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదివినాను. వాటిలో నా అనేక ప్రశ్నలకు సమాధానము యుండెను. ఆ తర్వాత నేను బైఅత్ చేసి అహ్మదియ్య సంఘములో చేరినాను.

ఖర్గిస్తాన్ నుండి సలామత్ గారిట్లు వ్రాసిరి. (వీరు జమాఅత్ సదర్) నేను పనిచేయుచున్న చోట క్రైస్తవ మతస్తురాలైన రష్యన్ మహిళ నా సహోద్యోగిగా యుండెను. వారితో మతము గురించి చర్చ జరిగెను. మాట్లాడుచుండగా 'నాకు నా మతముపై హృదయపూర్వక సంతృప్తి లేదని' ఆ మహిళ నాతో చెప్పెను. వారికి ఇస్లాం అహ్మదియ్యమును పరిచయము చేయబడెను. 'ఇస్లాం తత్వజ్ఞానము' పుస్తకము ఇవ్వబడెను. మతమము గురించి గల నా మొత్తము ప్రశ్నలకు సామాధానాలు లభించినవి, నాకు సంతృప్తి కలిగినది, ఇస్లాం నిజముగనే యదార్థమైన, నిజమైన ధర్మము అని ఆమె అనెను. ఆ తర్వాత ఆమె ఇంకా జమాఅత్ పుస్తకములను చదివిరి. ఇస్లాం సత్యముపై వారి విశ్వాసము బలపడుచు పోయినది. తుదకు ఆమె ఖాదియాన్ కూడ పోయి, బైఅత్ కూడ చేసిరి. ఇప్పుడు వారు వసియ్యత్ వ్యవస్థలో కూడ చేరిరి. *(తమ ఆదాయములోని 10వ శాతం చందా ఇచ్చుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నియమించిన నిబంధనలను పాటించుచు జీవితము గడుపుటకు ఒప్పుకొనుట)*

సంతృప్తి కలుగనప్పుడు సత్యమును గుర్తించుటకు అసూయ లేకుండా అల్లాహ్‌తో విలపించుచు సన్మార్గము వైపు మార్గదర్శనము చేయాలని దుఆ చేసినచో సదుద్దేశముండినట్లయితే అల్లాహ్ మార్గదర్శనము చేయునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. ఏదో ఒక రకంగా లేదా స్వప్నముల ద్వారా మార్గదర్శనము లభించి అహ్మదియ్య సంఘ సత్యము తెలిసిపోవును. కొన్ని స్వప్నముల సంఘటనలు కూడ గలవు.

జర్మని నుండి ఇబ్రాహీమ్ ఖారూన్ గారిట్లు వ్రాసిరి. జమాఅత్‌తో పరిచయమైన తర్వాత నేను ఎం.టి.ఏ చూడడం మొదలు పెట్టినాను. ఆ తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి దుఆ చేయుచు నేను ఇస్తిఖార చేసినాను. (ఏదేని కార్యపు మంచి చెడు తెలుసుకొనుటకు నిర్ణీత పద్ధతిలో దుఆ చేయుటను ఇస్తిఖార అందురు) ఒక రోజు ఇస్తిఖార ప్రార్థన తర్వాత నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వప్నములో చూసినాను. వారొక భవనము నుండి వచ్చుచున్నారు. ఆ భవన గోడల నుండి కాంతి కిరణాలు వెలువడుచుచున్నవి. నేను ఇహ్రామ్ ధరించి వారి భవన గుమ్మము ముందట నిలబడినాను. నేను మోకరిల్లి నా చేతులను నా మోకాళ్లపై పెట్టినాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన చేతులు నా తలపై పెట్టిరి. విని విధేయత వహింతునని నేనన్నాను. ఆ తర్వాత నిద్ర లేచితిని. ఈ విధముగా నా సందేహము తొలగిపోయెను.

ఇటువంటి సంఘటనలను విని జన్మతః పాత అహ్మదీయులైన మన బాధ్యత పెరుగును, మనము మన స్థితి పట్ల సదా దృష్టి సారించవలసిన అవసరమున్నది. నేను చెప్పినట్లు తమ ఆచారణ స్థితులను చక్కదిద్దుకొనుము. మన అలసత్వము మనలను ఏమి పొందకుండా చేయకూడదు. అహ్మదియ్య సంఘ బృందము ముందుకు

కొనసాగుట దైవ నిర్ణయము. ఇది ముందుకు వెళ్ళును. మనము కూడ సదా ఈ బృంద సభ్యులుగా వుండువలెననే అతి శ్రద్ధ అవసరము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఒకప్పుడు నాతో ఒక్కరిద్దరే వుండిరి. ఇప్పుడు గుంపులు గుంపులుగా వచ్చుచున్నట్లు చూచెదరు. ఇంత వరకే కాదు. వ్యతిరేకులు తమ శక్తిమేర నివారించుటకు కృషి చేసిరి. కాని అంతిమంగా ఆ వాక్యము పూర్తి అయినది. ఇప్పుడు క్రొత్తగా వచ్చు వ్యక్తి ఈ దైవవాణికి సంకేతముగా అగును.

మరో చోట ఇట్లనిరి. మన సంస్థ విశ్వాసము బలహీనముగా వుండుటను అల్లాహ్ ఇష్టపడడు. సంస్థ విశ్వాసమును పెంచుటకు సంకేతములను బహిర్గతము చేయుచున్నాడు. (అల్లాహ్ కృపానుసారము ఈ పరంపర నేటి వరకు కొనసాగుచున్నది. కాని సంకేతములను చూచి కూడ గుణపాఠము నేర్చుకొని వారు కొందరు దురదృష్టవంతులుందురు. సత్యమును గుర్తించుటకు ప్రయత్నించరు. వ్యతిరేకతలో అభివృద్ధి చెందుచున్నారు. ఇటువంటి వారొకనాడు తమ అంతమును చూచెదరు)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ నన్ను నియమించెను, అల్లాహ్ నన్ను పంపెను. వారు (అనగా వ్యతిరేకులు) చూచెదరు. తన రాకను దైవ ఆదేశమని చెప్పిన వ్యక్తి దైవ సహాయ సహకారాలు తన వెంట కలిగి వున్నాడా లేదా అని చూచెదరు. కాని వారు సంకేతము వెనుక సంకేతము చూచి కూడ అసత్యవంతుడని అనిరి. సహాయము వెనుక సహాయము, వరుసగా బలపరచునది చూచి ఇది మాంత్రికమని అనిరి. దైవ శాసనమును అవమానపరచేవారితో నేనేమి ఆశించగలను. దైవ శాసన గౌరవముతో అల్లాహ్ నామము విని వెంటనే ఆయుధములు పడేవలసి యుండెను. కాని వీరు గతము కంటే ఎక్కువ దుష్టత్వములో ముందుకెళ్ళిరి. అంతము ఎవరి చేతిలో గలదో వారే స్వయముగా చూచెదరు.

అల్లాహ్ ఈ వ్యతిరేకులకు వారి అంతమును త్వరగా చూపుగాక! అహ్మదియ్య సంఘు బృందము వేగముగా ముందుకు వెళ్ళును. ఇన్షాఅల్లాహ్. అల్లాహ్ దీనిని వేగంగా ముందుకు నడిపించును. మనము కూడ శాశ్వతముగా దాని భాగస్తులమై వుందుము గాక!

చివరలో హుజూర్ కొందరు మృతుల సద్గుణములను ప్రస్తావించి జుమా ప్రార్ధన తర్వాత వారి అంత్యక్రియ ప్రార్ధన చదివించిరి.

✪✪✪✪✪

*Summary: Nazarath Nashr-O-Isha'ath, Translation:Hafiz Syed Rasool Niyaz, (Telugu Desk)*

Published by: Nazarath Nashr-O-Isha'ath, e-mail:telugudesk@yahoo.in
P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143516, Punjab, Mob 84376 99866

BOOK POST (PRINTED MATTER)

*To,*

..........................................................................................

..........................................................................................